నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

మంచిర్యాల

కుమ్రం భీం ఆసిఫాబాద్

శుక్రవారం 10 నవంబర్ 2023 | FRIDAY, NOVEMBER 10, 2023 | MANCHERIAL KUMURAM BHEEM ASIFABAD | పేజీలు PAGES : 12


## ఐదు నియోజకవర్గాల్లో ఒకే రోజు దాఖలు చేసిన బీఆర్ఎస్ అభ్యర్థులు

- అధికారులకు పత్రాలు అందజేసిన సుమన్, దివాకర్‌రావు, చిన్నయ్య, కోవ లక్ష్మి, కోనప్ప
- కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు, ప్రార్థనలు చేసి దాఖలు
- భారీ ర్యాలీగా తరలివెళ్లిన గులాబీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు
- నేటితో ముగియనున్న ప్రక్రియ

..8లో

# నామినేషన్ల జాతర



చెన్నూర్ : తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాల వేసి మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బాల్క సుమన్

**మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో** గురువారం నామినేషన్ల కోలాహలం నెలకొంది. తమ సెంటిమెంట్‌ను అనుసరించి గుడుల్లో ప్రత్యేక పూజలు, దర్గాలు, చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేసి ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు నామినేషన్ పత్రాలు అందజేశారు. మంచిర్యాలలో దివాకర్‌రావు, బెల్లంపల్లిలో దుర్గం చిన్నయ్య, చెన్నూర్‌లో బాల్క సుమన్, ఆసిఫాబాద్‌లో కోవ లక్ష్మి, కాగజ్‌నగర్‌లో కోనేరు కోనప్ప నామినేషన్లు వేశారు. పలు చోట్ల అభ్యర్థులు భారీ ర్యాలీగా కుటుంబ సభ్యులతో తరలివెళ్లి అధికారులకు అందజేశారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గ కేంద్రాలు గులాబీమయం అయ్యాయి. కొందరు ఈ రోజే రెండో సెట్ వేయగా.. మరి కొందరు చివరి రోజైన శుక్రవారం రెండో సెట్ దాఖలు చేయనున్నారు.

- మంచిర్యాల, నవంబర్ 9(నమస్తే తెలంగాణ ప్రతినిధి)



చెన్నూర్ : బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ పత్రాలు రిటర్నింగ్ అధికారికి అందజేస్తున్న బాల్క సుమన్



గర్మిళ్ల : నడిపెల్లి దివాకర్ రావు..



బెల్లంపల్లి : దుర్గం చిన్నయ్య..



ఆసిఫాబాద్ :కోవలక్ష్మి..



సిర్పూర్(టీ) : కోనేరు కోనప్ప..



# బీఆర్ఎస్‌లో ఖుష్

- ప్రజా ఆశీర్వాద సభలు సక్సెస్ ● సీఎం కేసీఆర్ ప్రసంగంతో శ్రేణుల్లో జోష్
- అభివృద్ధి, సంక్షేమ పథకాలపై సర్వత్రా చర్చ
- మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుతామనడంపై అనూహ్య స్పందన
- సిర్పూర్, ఆసిఫాబాద్, బెల్లంపల్లి అభ్యర్థుల్లో ఆనందం
- కారు గెలుపు ఖాయమైందంటున్న ప్రజలు ● ప్రతిపక్ష పార్టీల్లో ఆందోళన

..2లో



**సిర్పూర్, ఆసిఫాబాద్,** బెల్లంపల్లి నియోజకవర్గాల్లో బుధవారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలు సూపర్ సక్సెస్ కావడంతో బీఆర్ఎస్‌తో పాటు అభ్యర్థులైన కోనేరు కోనప్ప, కోవ లక్ష్మి, దుర్గం చిన్నయ్యలో ఖుష్ కనిపిస్తున్నది. ప్రజలు వేలాదిగా తరలివచ్చి బ్రహ్మరథం పట్టగా శ్రేణుల్లో నూతనోత్సాహం ఉరకలేస్తున్నది. పదేళ్లలో సర్కారు చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై సీఎం కేసీఆర్ చక్కగా వివరించగా, ప్రజలను ఆలోచింపజేసింది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే.. ధరణిని తొలగిస్తుందని.. రైతు బీమా, రైతుబంధు, ఆసరా పింఛన్లు, కల్యాణలక్ష్మివంటి పథకాలు ఆగిపోతాయని చెప్పగా.. ఆయా వర్గాల్లో చర్చ మొదలైంది. తమ ప్రభుత్వం మాటకు కట్టుబడి ఉంటుందని, మళ్లీ అధికారంలోకి రాగానే మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుతామని ముఖ్యమంత్రి ప్రకటించడంతో అనూహ్య స్పందన వచ్చింది. ఆయాచోట్ల జనసంద్రాన్ని చూసి 'కారు' గెలుపు దాదాపు ఖాయమైందన్న అభిప్రాయం వ్యక్తమవుతుండగా, ప్రతిపక్ష పార్టీల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.

- కుమ్రం భీం ఆసిఫాబాద్(నమస్తే తెలంగాణ)/ బెల్లంపల్లి, నవంబర్ 9

# ఆర్టీసీ బస్ డిపో ఆకాంక్షను నెరవేర్చి..

## ఏళ్ల నాటి కలకు రూపమిచ్చిన ప్రభుత్వం

- విప్ సుమన్ చొరవతో మంజూరు
- చెన్నూర్ లో శరవేగంగా కొనసాగుతున్న పనులు
- హర్షం వ్యక్తం చేస్తున్న నియోజకవర్గ వాసులు

..4లో..